# బీఎల్ ఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం..

## ఉప్పల్ నియోజకవర్గంలో ప్రచారం ముమ్మరం.. ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని విన్నపం

కాప్రా, అక్టోబర్ 28: ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం ప్రచారం జోరుగా సాగుతోంది. ఇందులో భాగంగా శనివారం కాప్రా డివిజన్ నిర్మలానగర్, కందిగూడ, వలువర్‌నగర్ కాలనీల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బృందాలుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలను పంపిణీ చేసి, బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరిస్తూ కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. మహిళా కార్యకర్తలు గృహిణులను పలుకరిస్తూ వారికి బొట్టుపెట్టి కరపత్రాలను అందజేసి.. లక్ష్మారెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.



రామంతాపూర్‌లో జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన యువకులు

### *కారు గుర్తుకు ఓటు వేయాలి..*

మల్లాపూర్, అక్టోబర్ 28: రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేయాలని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం డివిజన్ పరిధిలోని గ్రీన్‌హిల్స్ కాలనీ, న్యూ భవానీనగర్ కాలనీల్లో పార్టీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై కాలనీవాసులకు అవగాహన కల్పించారు. కారు గుర్తుకు ఓటు వేసి ఉప్పల్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### *ఇంటింటా ప్రచారం ముమ్మరం..*

రామంతాపూర్, అక్టోబర్ 28 : ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకోసం శనివారం రామంతాపూర్ డివిజన్‌లోని సత్యానగర్, తదితర ప్రాంతాల్లో ప్రచారం ముమ్మరం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ , అభివృద్ధి కరపత్రాలను ఇం టింటా పంచుతూ ఎమ్మెల్యేగా బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్ననాగేశ్వర్‌రావు, సర్వబాబుయాదవ్, ఆనంద్‌యాదవ్, తునికి సంధ్యారాణి. మధుసూదన్‌రెడ్డి, ముస్తాక్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు. అదే విధంగా బాలాజీనగర్‌లో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు బుర్ర మహేందర్, పలువురు కార్యకర్తలు బండారి గెలుపుకోసం ఇంటింటా ప్రచారం చేశారు.

### *గులాబీ కండువా కప్పుకున్న యువకులు*

అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం రామంతాపూర్ డివిజన్ చికెన్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు వరుణ్‌యాదవ్, సుమన్, వెంకట్, హేమంత్‌యాదవ్ నరేశ్ యాదవ్‌లు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి బండారి లక్ష్మారెడ్డి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వబాబు యాదవ్, పాలకూర శ్రీకాంత్‌గౌడ్, నరేశ్, బోసాని పవన్‌కుమార్, సూరంశంకర్ పాల్గొన్నారు.



మల్లాపూర్ డివిజన్‌లో ప్రచారంలో చేస్తున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు

### *భారీ మెజార్టీతో గెలిపిస్తాం...*

ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తామని చిలుకానగర్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ తెలిపారు. శనివారం బ్యాంక్‌కాలనీ, ప్రశాంత్‌నగర్, జహీద్‌నగర్, రాఘవేంద్ర నగర్, కల్యాణపురి తదితర ప్రాంతాల్లో ఇంటింటా విస్తృతం ప్రచారం నిర్వహించారు.

– నాచారం డివిజన్‌లో కార్పొరేటర్ శాంతిసాయిజెన్ శేఖర్ ఆధ్వర్యంలో బండారి లక్ష్మారెడ్డిని ఎమ్మెల్యే గా గెలిపించాలని కోరుతూ ప్రచారం చేశారు. బండారికి ఓటు వేయమని వృద్ధులకు నమస్కరిస్తూ ఆశీస్సులు తీసుకున్నారు.



రామంతాపూర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న సర్వబాబు యాదవ్ , తదితరులు




నాచారం డివిజన్‌లో అభ్యర్థి బండారికి ఓటు వేయాలని వృద్ధురాలికి నమస్కరిస్తున్న కార్పొరేటర్ శాంతి సాయిజెన్‌శేఖర్



కాప్రాలో కారు గుర్తుకు ఓటేయాలని గృహిణులకు బొట్టుపెట్టి ప్రచారం నిర్వహిస్తున్న మహిళా నేతలు



రామంతాపూర్, సత్యానగర్‌లో ప్రచారం చేస్తున్న మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న



చిలుకానగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్



సైనిక్‌పురి బీఆర్ఎస్ కార్యాలయంలో బీఆర్‌టీయూ కార్మిక ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి

## కార్మికుల మద్దతు బీఎల్ ఆర్‌కే..

### కార్మిక సంఘాల సమావేశంలో నేతలు

కాప్రా, అక్టోబర్ 28 : అసెంబ్లీ ఎన్నికల్లో ఉప్పల్ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య అన్నారు. నవంబర్ 5న బీఆర్‌టీయూ ఆధ్వర్యంలో మల్లాపూర్‌లో జరిగే కార్మికుల ఆత్మీయ సమ్మేళన సభను విజయవంతం చేద్దామని ఆయన పిలుపు ఇచ్చారు. శనివారం కాప్రా సైనిక్‌పురిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో పలు కార్మిక సంఘాల నేతలు పాల్గొని బీఎల్ఆర్‌కు మద్దతు ప్రకటించారు. బీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు రాంబాబు యాదవ్ మాట్లాడుతూ.. కార్మికులు అధికంగా నివసించే ఉప్పల్‌లో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను కార్మికవాడల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని, అసంఘటిత కార్మికులనందరినీ ఏకం చేసి ఉప్పల్‌లో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేద్దామని అన్నారు. బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ..అన్నిరంగాల్లో పనిచేసే కార్మికులందరి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని, కార్మికుల కోసం కార్మిక భవన్ నిర్మించి ఇస్తానని అన్నారు. సమావేశంలో వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం చేయండి



బూత్‌స్థాయి కమిటీ ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్

చర్లపల్లి, అక్టోబర్ 28 : ఉప్పల్ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపు కోసం చర్లపల్లి డివిజన్‌లో ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ముమ్మరంగా ప్రచారంలో పాల్గొనాలని చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పిలుపు ఇచ్చారు. ఈ మేరకు శనివారం పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి.. డివిజన్ పరిధిలో బూత్ స్థాయి కమిటీలు వేసి ప్రచారంలో పాల్గొనాలని, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఎల్ ఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న కార్పొరేటర్ ప్రభుదాస్

మల్లాపూర్, అక్టోబర్ 28: ఉప్పల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని మీర్‌పేట్ హెచ్‌బీ కాలనీ కార్పొరే టర్ ప్రభుదాస్ నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం ఆయన డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కమ్యూనిటీ హాల్‌లో బూత్ కమిటీలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొ రేటర్ మాట్లాడుతూ..బూత్ కమిటీ సభ్యులు బాధ్యతగా వ్యవహరించి వాడవాడకు తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసి కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు వంజరి ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.